# శ్రీ శర్మ కవన విజయం

## 27-09-2009

**ఆదివారం :: సా. 5 గంటలకు**

విశాఖపట్టణం

ఆంధ్రా యూనివర్సిటీ

ప్లాటినం జూబ్లీ గెస్ట్‌హౌస్ సెమినార్ హాలులో

**శ్రీ కవన శర్మ సప్తతీతరణ**

సందర్భంలో మిత్రులు

ఆత్మీయంగా

నిర్వహిస్తున్న సభ!

**అందరూ ఆహ్వానితులే!**

సంపుటి : 9
సంచిక : 6
సెప్టెంబర్:2009

# రచన
ఇంటింటిపత్రిక

202

పేజీలు : 100
వెల :
రూ.25/-

ముఖచిత్రం : 70 వసంతాల కవనశర్మ చిత్రకారుడు : చంద్ర

చిరునామా : 1-9-286/2/P, విద్యానగర్ (రాంనగర్ గుండు దగ్గర), హైదరాబాద్ - 500 044.
ఫోన్ : (ఆ) : 040 - 2707 1500 :: (ఇ) : 040 - 2707 7599
*email : rachanapatrika@hotmail.com, rachanapatrika@gmail.com ; www.rachana.net*

సంపాదకీయం..... 5

ప్రత్యేకరచన : శ్రీ కవనశర్మ సప్తతీతరణ సందర్భంగా....
వివినమూర్తి - మరి నలుగురి రాతలు 89-94

## కథలు

తెలుగు తల్లికి ఇల్లు.... - ఛాయామల్లిక్ 7
అనువాద కథ :: హక్కు
- ఆంగ్లం : ఫ్రెడరిక్ ఫోర్సిత్
తెలుగు : చీమలమర్రి శ్రీనివాసమూర్తి 12
చివరకు మిగిలేది
- తాటిపాముల మృత్యుంజయుడు 30
సజీవ బంధాలు - కె.వి.రమణరావు 36
వో భామా! - వసుంధర 41
కథాపీఠం కథ :: విశ్వాసం
- కందుకూరి రాజకుమారి 48
మశకోపాఖ్యానం - తాతిరాజు శ్రీజ్యోత్స్న 56
దొరకునా ఇటువంటి సేవ - రాగతి రమ 60
కథాప్రహేళిక కథ :: మనసా - వాచా
- యోగానంద్ 65
అనగనగా ఒక మంచి కథ :: దూరపు కొండలు
- సింగరాజు రామచంద్రమూర్తి 74

## శీర్షికలు

ఉత్తర రచన 6
పజిలింగ్ పజిల్ – 202
నిర్వహణ : డా॥ ఎన్. సురేంద్ర 8
సాహితీ వైద్యం – వసుంధర 24

## సీరియల్ రచనలు

రాధాకళ్యాణం - *అల్లాడ స్నేహలత* 84
అమెరికామెడీ కబుర్లు - *వంగూరి చిట్టెన్ రాజు* 95

## అక్కడక్కడక్కడా

కార్టూన్లు

**వచ్చే సంచికలో కథకులు.....**
దువ్వూరి సూర్య సుబ్రహ్మణ్య శ్రీనివాస్; కండ్లకుంట శరత్‌చంద్ర;
సుశీల; విహారి తదితరులు.....

The Views, Opinions expressed and Statements made by the Writers, Authors and Readers need not necessarily be those of the Editor and Management of Rachana Entinti Patrika.
All disputes will come under the exclusive jurisdiction of respective Courts and Forums situated in Hyderabad City only.

**సలహాదార్లు**

కాళీపట్నం రామారావు
కవన శర్మ
అత్తలూరి నరసింహారావు
వసుంధర
కోడూరి శ్రీరామమూర్తి
కేతు విశ్వనాథరెడ్డి
డా. ఎన్. సురేంద్ర
వై. రాంబాబు & శాయి
డా. డి.వి.ఆర్. పూషా





**మార్కెటింగ్**

పి.ఆర్. మార్కెటింగ్
1-2-559/సి, మొదటి అంతస్థు,
నల్లకుంట, హైదరాబాద్-44
ఫోన్: 040 -27612041

***సంపాదకుడు***

వై.వి.యస్.ఆర్.యస్.తల్పశాయి

***అసోసియేట్ ఎడిటర్***

'హంసలేఖ'


***The Only Magazine Administered by Writers***

*కమనీయ వచన నడకను ఔపోసన పట్టిన ఘనాపాటి కవనశర్మ.*

ప్రక్రియ ఏదైనాగానీ -

సరళంగా, సుమధురంగా, అలవోకగా చదివించే సుగుణం ఆయన కలానిది.

**ఆయన -**

- ఆచార్యుడు....ప్రధానాచార్యుడు
- సిద్ధాంత....విజ్ఞాన పత్రాల కర్త
- కథకుడు
- నవలాకారుడు
- నాటకకర్త
- కాలమిస్టు....సమీక్షకుడు
- ముందుమాటలు రాసినవాడు
- అనువాదకుడు
- సైన్సు....సినిమా....సాహిత్య....సరదా వ్యాసకారుడు
- హాస్యరచనా దురంధరుడు

ఇన్ని ప్రక్రియల్లోనూ నిష్ణాతులైన వారు చాలామందే ఉంటారు.

**కానీ.......**

ఇన్నింటిలోనూ సవ్యసాచి అయినవారు ఒకరో ఇద్దరో - అంతే!

**ఆయన -**

- కులమతాలకు, ప్రాంతీయతలకు అతీతుడు....అన్ని ఖండాలనూ దర్శించిన వాడు
- సందర్భశుద్ధిగా అచ్చ తెలుగు ఆహార్యం ధరించేవాడు
- తానున్నచోట ఆహ్లాదకర వాతావరణాన్ని సృష్టించే సరససంభాషణా చతురుడు
- ఉడుంపట్టు గలవాడు....నిగర్వి
- మిత్రుల్ని ప్రేమించేవాడు...ప్రేమను పంచేవాడూనూ!

అరవయ్యేళ్ల సంబరాన్ని మెట్టినింట బెంగుళూరులో జరుపుకుని....డెబ్బయ్యేళ్ల సందడిని పుట్టినింట విశాఖపట్నంలో ఆస్వాదించనున్న కవనశర్మగారికి హార్దిక శుభాభినందనలు!

202

**ఈ పత్రిక మీది! మీఅభిరుచుల మేరకు పత్రికను రూపొందించడం మా వంతు!! అభిమానించి ఆదరించడం మీ వంతు!!!**




# విశ్వాసం

> కన్నవారిని గౌరవిస్తే బాధ్యత. పెంచినవారిని గౌరవిస్తే కృతజ్ఞత. కృతజ్ఞతని విశ్వాసంతో ముడిపెట్టేవారు మనిషికీ జంతువుకీ భేదం చూడలేరు. - వసుంధర

**చ**లికి ముడుచుకుని పడుకుని ఉన్న నన్ను ఎవరో తన్నినట్టు అయి ఉలిక్కిపడి లేచాను. నైట్ వాచ్మన్! కానీ అతను నన్ను తన్నలేదు. అతను తన్నిన రాయి దొర్లుకుంటూ వచ్చి నాకు గట్టిగా తగిలింది. అదృష్టం బాగుంది! నన్నతను చూడలేదు! ఆ చీకట్లో, నీడలో ఉన్న నేను అతనికి కనిపించలేదు. నన్ను దాటించుకుని వెళ్ళిపోయాడు. 'హమ్మయ్య!' అనుకున్నాను. చక్కటి సంతోషకరమైన జీవితం అనుభవించిన నేను, ఇప్పటి నా పరిస్థితికి చిన్నగా నిట్టూర్చి మళ్ళీ ముడుచుకుని పడుకున్నాను.

❖ ❖ ❖

ఎంతో మంచి జాతికి చెందిన మా అమ్మను ఒక సంపన్న కుటుంబంవారు పెంచుకోవడానికి తెచ్చుకున్నారు. ఆ తర్వాత కొన్ని నెలలకే అమ్మకి చెప్పకుండా ఇల్లు, ఊరు వదిలి ఎక్కడికో వెళ్ళిపోయారు.

పాపం అమ్మ! చిన్నపిల్ల! వాళ్ళ గురించి చాలా వెతుక్కుంది. ఎంతో ఏడిచింది, బాధపడింది. అప్పుడా ఇంటి ఔట్‌హౌస్‌లో ఉన్నవారు అమ్మను కొన్నాళ్ళు చేరదీసారు. తర్వాత తరిమేశారు.

అమ్మ మాత్రం అక్కడక్కడే తిరిగేది. చుట్టుపక్కల వాళ్ళు కొన్నాళ్ళు జాలి పడి ఏదో ఒకటి తినడానికి పెట్టేవారు. కానీ రాను, రాను వాళ్ళూ విసుక్కోవడం మొదలు పెట్టారు. ఏదైనా పెట్టమని అడగడానికి దగ్గరకొస్తే ఆ వీధి చివరి దాకా తరిమేసేవారు. అమ్మ మకాం వెనక వీధిలోకి మారింది.

ఇక్కడ అమ్మను తరిమేవారు లేరు. అసలా వీధిలో వాళ్ళు బయటకు రావడమే తక్కువ. అమ్మ వాళ్ళు బయట పారేసే చెత్త ప్యాకెట్లను ఎత్తుకొచ్చి తినడానికి ఏమైనా దొరుకుతాయేమోనని వెతుక్కునేది. అప్పుడప్పుడు సగం తిని పారేసిన బ్రెడ్ ముక్కలు, రాత్రి మిగిలిపోయిన అన్నం లాంటివి దొరికేవి. కానీ ఎక్కువగా ప్లాస్టిక్ వస్తువులే ఉండేవి. అమ్మ కొన్నాళ్ళు తెలీక అవి తినేది. కానీ కడుపు నొప్పి రావడంతో అవి తినడం మానేసింది. సరైన తిండిలేక క్రమంగా చిక్కిపోసాగింది అమ్మ.

అప్పుడా వీధిలోకి కొత్తగా ఒక ఫామిలీ దిగింది. భార్యా, భర్తా, పదేళ్ళ పాప, వారి కుక్క. భర్త రోజూ పొద్దున్నే ఆఫీసుకు వెళ్ళిపోయేవాడు. పాప స్కూల్‌కి వెళ్ళిపోయేది. భార్య కుక్కను తీసుకుని వాకింగ్‌కు వెళ్ళినప్పుడల్లా అమ్మను గమనిస్తూ ఉండేది. ఆమె కళ్ళలోని ప్రేమ, జాలి కలసిన చూపులను పసిగట్టిన అమ్మ ఆమె వెనుకే వెళ్ళేది. కుక్కను తీసుకుని ఆమె ఇంటిలోపలికి వెళ్ళినా అమ్మ ఆ ఇంటి ముందరే కూర్చునేది. ముందు పెద్దగా పట్టించుకోకపోయినా అమ్మ ఆకలి చూపులను గమనించిందేమో - కొన్నాళ్లకామె జాలితో - వాళ్ళ కుక్కకు పెట్టే తిండిలోంచి, కొంత అమ్మకూ పెట్టడం మొదలుపెట్టింది.

అది అమ్మకు అలవాటుగా మారింది. అవును! అమ్మ ఒక కుక్క - పరిస్థితులు వీధికుక్కగా మార్చిన జాతి కుక్క! నేనూ కుక్కనే! జాతి కుక్కలాగానే కనిపించినా, అచ్చమైన వీధి కుక్కని.

ఈ విషయాలన్నీ నాకు అమ్మే చెప్పింది, మీ కర్థంకాని మా భాషలో. ఇన్ని వివరాలు అమ్మకర్థమయ్యాయంటే, మీ భాష మా కుక్కలకి బాగానే

**కొందుమూరి రాజకుమారి**

# మశకోపాఖ్యానం

**తతిరాజు శ్రీజ్యోత్స్న**

పసిమి ఛాయ, చారడేసి కళ్ళు. సంపెంగ లాంటి నాసిక, దొండపళ్ళ వంటి పెదాలతో, బారెడు జడ, పిడికెడు నడుముతో రూపంలో అక్షరాలా బాపూ బొమ్మలా ఉన్నా, సావిత్రి స్వభావంలో మాత్రం పరమ చాదస్తురాలు. అందులోనూ చిన్నప్పటి నుండీ బామ్మ చేతుల్లోనే పెరిగిందేమో మడి, ఆచారం, నోములు, వ్రతాలు ఎక్కువే. భర్త సత్యవంత్ మంచి సంపాదనపరుడు. ఇద్దరు పిల్లలు. చీకూ చింతా లేని కుటుంబం. కానీ ఊళ్ళో అందరి చింతలను గురించి తానే చింతిస్తూ ఉంటుంది సావిత్రి. దానికి తోడు ఆమెకు సందేహాలు, భయాలు చాలా ఎక్కువ. ఎక్కడైనా, ఎవరికైనా, ఏదైనా చెడు జరిగిందని విన్నా, వార్తాపత్రికల్లో దుర్వార్తలేమైనా చదివినా, అలాంటివి తన కుటుంబానికేమైనా జరుగుతాయేమో అని భయపడిపోతూ ఉంటుంది.

ఆ మధ్య ఇలాగే పక్కవీధిలో ఎవరో ఒకాయన యాక్సిడెంట్‌లో చనిపోయాడు. అది విన్న దగ్గర్నుంచీ సావిత్రికి రోజూ నిద్రలో ఒకటే కల, ఆ కలలో సత్యవంత్ శరీరాన్ని దున్నపోతు మీద వేసుకుని వెళ్ళిపోతున్న యమధర్మరాజు, సతీసావిత్రి తరహాలో – అతని వెనకాలే తాను. ఒక రోజు రాత్రి నిద్రలో *"పోవుచున్నావా తమ్ముడా యమధర్మరాజా...."* అంటూ గట్టిగా పాడసాగింది.

ఆ పాటకి నిద్రలో ఉన్న సత్యవంత్ ఉలిక్కిపడి లేచి, సావిత్రిని బలవంతంగా కుదిపి లేపి, సంగతేమిటో తెలుసుకున్నాక తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాడు.

"తిట్టండి, మీరలాగే తిడతారు, నా భయం మీకేం తెలుస్తుంది?" అంటూ సావిత్రి కళ్ళనీళ్ళు పెట్టుకొనేసరికి కరిగిపోయాడు.

మరునాడు *'దుస్స్వప్న దోష పరిహార వ్రతము'* అంటూ మొదలుపెట్టి నూట పదహారు మంది ముత్తైదువులకు పసుపు, కుంకుమ, పూలు, గాజులు, జాకెట్టు గుడ్డ ఇస్తుంటే ఆ ఖర్చుకి గుండె నీరవుతున్నా, ఏమీ అనలేక చేత్తో గుండె పట్టుకొని కూర్చున్నాడు సత్యవంత్.

అలాంటి సావిత్రికి ఈ మధ్య ఓ కొత్త భయం పట్టుకుంది, అదే దోమల భయం. ఎక్కడైనా దోమను చూస్తే చాలు పులినో, సింహాన్నో, భూతాన్నో చూసినట్లు వణికిపోతోంది. అసలే వర్షాకాలం, వానలు, వరదలు. ఊరంతా చికెన్ గన్యా, మంకీ గన్యా, డెంగ్యూ జ్వరాలతో అట్టుడికినట్లు ఉడికిపోతోంది కదా, తమని అవి వదిలిపెడతాయా? అనే సందేహం ఆమెను పీడిస్తుంటే, సాయంకాలం అయిదు గంటలు దాటిందంటే చాలు కిటికీ తలుపులు, వెంటిలేటర్లతో సహా అన్నిటినీ మూసివేస్తోంది. ఇంట్లోంచి ఎవరినీ కదలనివ్వటంలేదు. ఆలౌట్, జెట్, గుడ్‌నైట్ – ఇలా తెలిసిన మస్కిటో రిపెల్లర్స్‌నీ, మస్కిటో కాయిల్స్‌నీ ఉపయోగించి దోమల భరతం పట్టడానికి ప్రయత్నిస్తోంది.

ఆ పొగకీ, వాసనకీ, దగ్గూ, తుమ్ములతో బాధపడలేక సత్యవంత్, "అబ్బబ్బ! చంపేస్తున్నావే నీ చాదస్తంతో సావిత్రీ! ఏ ముహూర్తాన కన్నదో కానీ నిన్ను మీ అమ్మ, ఆవిడకి శత కోటి వందనాలు" అంటూ గట్టిగా విసుక్కుంటుంటే, "ఉష్, అలా నోరంతా తెరచి గట్టిగా అరవకండి, దోమలు నోట్లో దూరగలవు" అని రహస్యంగా చెవిలో చెబుతుంటే సత్యవంత్‌తో పాటు పిల్లలు కూడా తలలు పట్టుకుంటున్నారు.

నాలుగిళ్ళ అవతల ఉంటున్న మీనాక్షి ఈ మధ్యనే ఉన్నట్టుండి, మోకాళ్ళు పట్టుకుని, కూలబడిపోయి నొప్పులంటూ గోల పెట్టడం, వెంటనే జ్వరం రావటం, నానా యాతన పడడం చూసిన సావిత్రికి ఆ జ్వరాలంటే ఉన్న భయం రెట్టింపైంది. అవి రాకుండా ఏం చెయ్యాలి? తీవ్రంగా ఆలోచిస్తున్న సావిత్రి బుర్రలో మెరుపులా ఒక ఆలోచన వచ్చింది. రావడమే తడవుగా బజారుకి బయలుదేరింది.

ఇది జరిగిన రెండు మూడు రోజులకి, ఓ సుప్రభాతాన అరివీర భయంకరంగా విన్పిస్తున్న సావిత్రి కంఠస్వరానికి ఉలిక్కిపడి లేచాడు సత్యవంత్. వెంటనే ప్రక్కనే ఉన్న అలారం టైంపీస్ కేసి చూసాడు – నాలుగు గంటలు చూపిస్తోందది. 'సావిత్రి ఇంత ప్రొద్దున్నే లేచి ఎవరి మీద అలా అరుస్తోంది? పనిమనిషి ఇంత తెల్లవారుఝామున రాదే! మళ్ళీ ఏమైంది ఈ సావిత్రికి?' అనుకుంటూ పక్క మీద నుండి లేచాడు. క్రమంగా ఆ గొంతు పూజ గది నుండి విన్పిస్తోందని అర్థమైన సత్యవంత్ అటువైపు నడిచాడు.

*"ఓసీ నీచురాలా! నికృష్టురాలా! దుష్టురాలా! పాపిష్టిదానా! నిశాచరీ! నిద్రాహారిణీ! నరహంతకీ! మురిక్కాలువ*

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# మనసా-వాచా

చదువుతున్న మంత్రాలు ఆపి అన్నాడు, బ్రాహ్మణుడు –

"తర్పణం వదలండి"

బాధగా తర్పణం వదిలాడు అతడు.

చేయవలసిన విధులన్నీ పూర్తయ్యాక, చివరగా బ్రాహ్మణుడికి యితోధికంగా సంభావనలిచ్చి, ఎప్పటిలాగే అన్నదానం కార్యక్రమం మొదలు పెట్టాడు. ఎక్కడ నుండి వచ్చారో అన్నట్లుగా జనం విపరీతంగా రావడం మొదలు పెట్టారు. వారిని చూస్తే నిజంగానే జాలి వేసింది అతడికి. చేయించిన వంటకాలన్నీ అయిపోయాయి. ఖాళీ గిన్నెలు శుభ్రం చేయిస్తుండగా వచ్చిందో స్త్రీ, ఆకలంటూ. ఆమెని కసిరి పొమ్మంటున్న వంటవాడిని ఆగమని, ఓ గిన్నెలో మిగిలిన అన్నాన్ని, కొద్దిగా వున్న కూరని ఓ ఆకులో పట్టుకుని ఆమె దగ్గరికి వెళ్ళి 'తీసుకోమ్మా!' అన్నాడు.

చేతులు చాచి, ఆకు అందుకుంటూ తలెత్తి అతడి ముఖంలోకి చూచిందామె. ఆమె ముఖంలో లిప్తపాటు భయం తొణికిసలాడింది.

యధాలాపంగా ఆమె ముఖాన్ని చూసిన అతడు అదిరిపడ్డాడు. తేరుకుని యేదో అనేలోగా ఆమె చేతిలోని ఆకుని వదిలేసి వెనక్కి తిరిగి గబగబా వెళ్ళిపోయింది.

అతడు ఆమె వెనుకే వడివడిగా అడుగు లేసాడు.

మనం గతంలోకి....

❖ ❖ ❖

## "అతడు"

"అయితే ఈ కట్టుబాట్లు, ఆచార వ్యవహారాలూ మన పెద్దలు నిర్ణయించింది మన జీవితం వో క్రమపద్ధతిలో నడవాలని; అంతేకానీ, మూఢంగా ఆచారాలు, కటుబాట్ల ముసుగులో సంఘంలోని బలహీనులని – ముఖ్యంగా స్త్రీలని అణగద్రొక్కమని కాదు. ఏ సమాజంలో స్త్రీకి గౌరవం, ఆదరణ వుంటాయో ఆ సమాజం బాగా అభివృద్ధి చెందుతుంది. అందుకే మన సమాజం అభివృద్ధి చెందాలంటే స్త్రీలు మానసికంగా, సామాజికంగా, ఆర్థికంగా అభివృద్ధి చెందాలి.

"మీ అందరికీ తెలియనిది కాదు – తల్లి ప్రభావం పిల్లలపై బాగా వుంటుంది. ఈ విషయం మనం చిన్నప్పటినుండి అనేక పుస్తకాల్లో చదువుకున్నాం. చరిత్రలో, పురాణాల్లో యెన్నో వుదాహరణలున్నాయి.

"ప్రహ్లాదుడు అంత గొప్ప భక్తుడు కావడానికి అతడి తల్లి లీలావతి కారణం. శివాజీలో అంత ధైర్యం, సాహసం కలగడానికి కారణం అతడి తల్లి జీజీబాయి. తల్లి కూడా వో స్త్రీయే గదా! అందుకని మన భావితరం, అంటే మన పిల్లలు బాగుపడాలంటే, మనం స్త్రీలకి సమాజంలో వో వున్నత స్థానాన్ని కల్పించి వారి పురోగమనానికి తోడ్పడాలి. ఇదే మీ అందరికి నా విజ్ఞప్తి. మీకు తోచిన విధంగా ఈ కార్యక్రమంలో పాల్గొనండి.

"ధన సహాయంతో మీ బాధ్యత తీరిపోయిందనుకోకండి. స్వయంగా మీరు వో స్త్రీని – మీ తల్లిగావొచ్చు, భార్య గావొచ్చు, సోదరి కావచ్చు – ఎవరినయినా ధైర్యంగా, తలెత్తి తన కాళ్ళ మీద నిలబడి, నడిచేలా చేయడానికి సహాయపడండి. ఆమె మనోవికాసానికి తోడ్పడండి. అప్పుడే మన దేశం ప్రపంచ దేశాలన్నింటికీ తలమానిక మవుతుంది" అంటూ అందరి కరతాళ ధ్వనుల మధ్య వుపన్యాసం ముగించి, నా స్థానంలో కూర్చున్నాను. వేదికపైనున్న మిగతా పెద్దలు నన్ను అభినందిస్తుంటే, వారికి తగిన విధంగా సమాధానమిస్తున్నాను.

యింతలో ప్రేక్షకుల్లోనుండి వో వ్యక్తి లేచి, "కామేశంగారూ! మీ ఆశయాలు గొప్పవి. మీ వుపన్యాసం యిక్కడి వారిలో చాల మందిని ప్రభావితం చేసింది. అయితే మీరే ముందుగా వో స్త్రీ వున్నతికి పాటు పడితే బాగుంటుందేమో! మీకు తగిన ధనబలం, సమయం కూడా వున్నాయి. మిమ్మల్నేదో విమర్శిస్తున్నాననుకోకండి. సహృదయంతో చేస్తున్నానీ మనవి. మీవంటి పెద్దలు మాలాటి సామాన్యులకి మార్గదర్శకం కావాలని నా కోరిక" అంటూ కూర్చున్నాడు.

అనుకోని ఈ పరిణామానికి దిగ్భ్రాంతి చెందాను. అసంకల్పితంగా లేచి, "మీరు చేసిన సూచనలో నిజముంది. తప్పక మీరిచ్చిన సలహాని పాటిస్తాను" అని కూర్చున్నాను.

ఇంటికి వెళ్ళానేగానీ, అతడన్న మాటలే నా చెవుల్లో గింగురుమంటున్నాయి. అంటే నా ఆశయం గొప్పదే కాని, ఆచరణలో లోపం వుందని యెత్తి చూపాడు. అలాగే, అలజడి మనసుతో రెండ్రోజులు గడిపి, యిక వుండబట్టలేక మా అక్క వూరికి వెళ్ళాను. మా బావ పల్లెటూర్లో వ్యవసాయం చేసుకుంటున్నాడు. బాగా చదివినవాడు. మంచి

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

**యోగానంద్**



# దూరపు కొండలు

**సింగరాజు రామచంద్రమూర్తి**

చిత్రకారుడు :
బాపు
(1961)

**కా**లేజీలో చదువుకునే రోజుల్లోనే వాసుకి బోలెడు ఆశయాలుండేవి. చిన్నతనం నుంచి బస్తీలో పెరిగిన వాడవటం వలన పల్లెటూరు వాతావరణం ఎలా ఉంటుందో కూడా తెలియకపోయినప్పటికీ వారూ వీరూ చెప్పిన మాటలు విని, పుస్తకాలలోనూ, కథల్లోనూ పల్లె పట్ల వర్ణనలు చదివి వాటి మీద మమకారం పెంచుకున్నాడు. ఎలాగయినా కొన్ని రోజులపాటు పల్లెల్లో గడపాలని, అమాయకులు, నిష్కల్మష హృదయులు అయిన వారి సౌభాగ్యానికి పాటుపడాలని, తను చదువుకున్నది వారికి కూడా అందించి ఉడుతాభక్తిగా వారికి తోడ్పడాలన్నది అతని ముఖ్య ఆశయం!

ఈ సందర్భంలో వాళ్ల తెలుగు లెక్చరర్ గారు చెప్పే మాటలు అతనికెప్పుడూ గుర్తొస్తుంటాయి...

"మా కాలంలో చదువుకునే కుర్రాళ్లకీ, ఉద్యోగస్తులకి – అందరికీ కూడా ఎదురుగా ఒక సమస్య కనుపించేది – 'ఇంగ్లీషు వాళ్లని మన దేశం నుంచి తరిమి స్వరాజ్యం సంపాదించుకోవా'లని. అందువలన ఏమాత్రం ఆవేశం కలవాడయినా ఆలోచన అనేది లేకుండా ఆ సమరంలోకి దూకేసేవాడు. ఇప్పుడు మీ తరం వారికి సమస్యలు లేవని చాలామంది ఉద్దేశ్యం. కాని మాకన్నా ఎక్కువ ఉన్నాయని మట్టుకు మర్చిపోకు. అయితే అవి కళ్ళెదుట కనబడవు – పైగా తేలిక కూడా కాదు. స్వరాజ్యం సంపాయించడం కన్నా అందులోని ప్రతి పౌరుడు దానికి తగిన 'అర్హత' అన్న భావం కలగాలి ప్రతి వారికి. ఆ భావన కలిగింపజేయటం మీ కర్తవ్యం" అనేవాడాయన.

అందుకనే ఫస్టుక్లాసులో పాసయిన వాడికి అంతకన్నా మంచి ఉద్యోగం వస్తుందని ఎందరు చెప్పినా, తనకు తెలిసినా 'గ్రామసేవక్' ఉద్యోగం వచ్చేటప్పటికి పర

*(మిగతా భాగం పత్రికలో చదవండి)*

# శ్రీ శర్మ కవన విజయం

విజయలక్ష్మి



సమేత వరాహ నరసింహ శర్మ

## కొన్ని ప్రశ్నలు? - అన్నే జవాబులు!

❖ నేను శర్మగారి వెనకాతల ఉండి ముందుకు నెడ్తూ ఆయన విజయానికి కారకురాల్నా? ఆయన ముందర ఉండి కాళ్లకు అడ్డుపడ్తూ ప్రగతికి అడ్డంకినా?

❀ *అడ్డంకినైతే ఆయన అవిజయుడు. సవిజయ కవనశర్మే అయితే ఐ యామ్ ది డ్రైవింగ్ ఫోర్స్.*

❖ నాకున్న ఇద్దరాడపిల్లల్లో ఇద్దరూ బయాలజీలో స్ట్రాంగ్ అయి ఉండీ, ఇద్దరూ ఆయనలా ఇంజినీర్లయ్యారంటే వాళ్ల మీద నా ఇన్ఫ్లూయన్స్ లేదని అర్థమా? లేక నాలాగా బాటనీఓ, జుఆలజీఓ చదివితే వారి ఇంజినీరు భర్తల కోసం వారి కెరీర్స్‌ని త్యాగం చేయాల్సిరావచ్చునన్న భయమా? లేక స్త్రీలు పురుషుల కెందులోనూ తీసిపోరని నేను నూరిపోసినది ఋజువు చేయటానికి కంకణం కట్టుకొన్నారా?

❀ *వారు నాలాగా దృఢనిశ్చయులే! ఆడపిల్లలు మంచి ఇంజినీర్లు అవగలరని ఋజువు చేశారు. వారిలో యాభయ్ శాతం నా జీన్సే కదా!*

❖ నేను నేనుగా ఉండగలగటానికి ఆయన మంచితనమూ, నాకిచ్చిన స్వాతంత్ర్యమూ కారణాలా? లేక నా బలమైనవ్యక్తిత్వమూ, నేను విడిచి వెళ్లిపోగలనన్న ఆయన భయమూ దానికి కారణాలా?

❀ *బహుశహ ఆయనకి ప్రజాసామ్యంలో ఉన్న నమ్మకం కొంత కారణమైనా, నందూరివారి బలమైన వ్యక్తిత్వమే ముఖ్యకారణం.*

❖ నా కూతుళ్లు వాళ్ల నాన్నగార్ని ఎక్కువ ప్రేమిస్తారని బాధపడాలా?

❀ *అక్కర్లేదు – నా మనవలు నన్నే ఎక్కువ ప్రేమిస్తారు. ఆ విషయంలో వారికి ఆయన పోలికలు లేకపోలేదు.*

– నందూరి (కందుల) విజయలక్ష్మి

# కవన మూర్తి - విహిన శర్మ

**నాకు తెలుసు -**

సమయం వచ్చేసిందని. ఇప్పుడు కూడా నేనీ పని చేయకపోతే నా హృదయానికి నేనే జవాబు చెప్పుకోలేనని. ఎలా చెయ్యాలి? ...ఎలా??...ఎలా???

*అందరికీలాగే నాకూ తెలుసు -*

కవన శర్మగారు1939 సెప్టెంబర్లో భూమ్మీద పుట్టారనీ, ఆంధ్రా యూనివర్సిటీనీ, విశాఖపట్టణాన్నీ, అపుడపుడు ఆయన క్లెయిమ్ చేస్తున్నట్లు బందర్నీ, మద్రాసునీ వెలగబెట్టారనీ, తలిదండ్రులకు ఒక్కడే కొడుకైనా పెద్ద కుటుంబంలో మెలగబెట్టారనీ, బెంగుళూరులో డాక్టరేట్ పట్టా చేబట్టారనీ, తణుకు విజయాన్ని చెయ్యిపట్టారనీ, శారదమ్మ, పద్మలను భూమ్మీదకు నెట్టారనీ, వాళ్ళిద్దరూ గౌతం, ఇళలతో తాతను చేసిపెట్టారనీ, దేశాలు చుట్టారనీ, ఎందరికో చదువు చెప్పిపెట్టారనీ, ప్రపంచాన్ని ఔపోసన పట్టారనీ .......

*కొందరికిలాగే నాకూ తెలుసు -*

కవన శర్మ కలం పట్టేనాటికి భారత దేశానికి స్వాతంత్రం దిగొచ్చిందనీ, అవివాహిత యువతీ యువకుల మధ్య దూరం తగ్గుతోందనీ, వారి మధ్య దగ్గర ఇంకా పెరగలేదనీ, గాఢమైన ఒకత్రోవ ప్రేమలకు సాహిత్యంలో కాలం ముగుస్తోందనీ, స్వాతంత్రోద్యమాన్ని, సంస్కరణలను 'భారతి'కి వదిలి 'ఆంధ్రపత్రిక' కాలంతో ముందుకు నడుస్తోందనీ, నవ్వులు... నిరుద్యోగాలు... కలుషితమవుతున్న రాజకీయాలు... స్వర్ణయుగంలోకి అడుగెడ్తున్న సినిమాలు ముళ్లపూడులను పుట్టిస్తున్నాయనీ, బస్తీలు బలుస్తున్నాయనీ, మారీమారని మనుష్యులతో సమాజం కుస్తీ పడుతోందనీ .......

*కవన శర్మని ఆనందించటానికి పరిమితం అవకుండా పరిశీలించటంలో పడ్డవారందరికిలాగే నాకూ తెలుసు-*

కౌటుంబికంగా కొడవటిగంటీ... సామాజికంగా ముళ్లపూడీ... కవన శర్మ కలంలో కలుస్తున్నారనీ, చదివిన చదువు, నగర సంస్కారం ఆయనని దొలుస్తున్నాయనీ, పై చదువుల తిరుణాళ్లలో తనను తను తప్పిపోకుండా పిలుస్తున్నాడనీ, నిర్మాణమే ప్రకృతి అయిన శర్మ నిర్మాణ శ్రమకి అలసిపోవటం లేదుగానీ ఆ నిర్మాణాలను పునాది చేసుకుని తమ ఆవాసాలను కట్టుకునే పరాన్నభుక్కులతో నిలవలేక విలవిల లాడుతున్నాడనీ, అవన్నీ కథలు చేస్తున్నాడనీ.......

*కవన శర్మ తరాన్ని పరిశీలిస్తే కొందరికి అనిపించినట్టే నాకూ అనిపిస్తుంది -*

తెలుగు సాహిత్యంలో రావిశాస్త్రి, కాళీపట్నంల తర్వాత ఒక లంకె గల్లంతయిందనీ, సాహిత్యంలో దాచలేని దాటలేని ఓ విభజన దానికి కారణం అయిందనీ, అందులో బహుశా కవన శర్మ ఒకడనీ, ఆయనది వృత్తిరీత్యా గురువృత్తే - అందులో ఆయనది గురు ప్రవృత్తే గాని, కథ చెప్పటంలో మాత్రం గురు ప్రవృత్తి కాదనీ, అంతవరకూ గురుపీఠం మీదనున్న రచయిత అంతరించి పాఠకుడిని సహ పాఠకుడిగా ఎంచి రచించే రచయిత మొలకెత్తుతున్నాడనీ, అతడింకా సీరియస్ పాఠకులను పోగుచేసుకోలేదనీ.......

*నాకులాగే మరికొందరికీ తెలిసి ఉండవచ్చు -*

ఆయనకీ నాకూ తొమ్మిదేళ్ల వార అనీ, ఆయనదో తరమైతే నేను మధ్యమాన్ననీ, నాదో తరమైతే ఆయన మధ్యమమనీ, అదే వయసువాడు, తలచుకుంటే కంట్లో తడిగా రూపుగట్టేవాడూ... మా త్రిభుజంలో మూడో శీర్షమూ ...మా వల్లంపాటి నా సందేహాలకు సమాధానమనీనూ... కవన శర్మ నా సమాధానాలకు సందేహమనీనూ .......

*అయినా కవన శర్మ నాకు తెలియదు -*

ఆయనను గురించి ఆలోచించకుండా ఉండలేని సాన్నిహిత్యంలో ఓ పదంతో ఆయనని పట్టుకోబోయాను - అది తార్కిక కాఠిన్యత. ఆ పదంతో నే భావింపజూస్తున్న భావనకు వ్యక్తిగా కొంత అందినా రచయితగా బొత్తిగా ఒదగడు. కథలు రాసాడు. నవలలు రాచేడు. వ్యాసాలలో చెయ్యి వేచాడు. సైన్సుని అందరికీ అవగతం చెయ్యాలని భగీరథయత్నం చేశాడు. తన బెస్టు తన బెటరుని మింగేయకుండా జాగ్రత్త పడుతూ రాసేసాడనీ, నన్నూ రాసెయ్యమని హెచ్చరిస్తున్నాడనీ, నేను ఆరు నెలలకు

## శ్రీ కవన శర్మ సప్తతీతరణ (27-09-'09 : విశాఖపట్నం) సభలో.......

# కవన శర్మ

### తాజా పుస్తకాల ఆవిష్కరణ

## కోతిరాతలు

(వ్యంగ్య రచనల సమాహారం)

పేజీలు : 100 :: వెల : రు.50/-

## మా కుటుంబం

(హాస్యరచనా తోరణం)

పేజీలు : 228 :: వెల : రు.120/

వెయ్యగల అడుగుని తను ఆరు నిమిషాలలో వేసేసానని ఒప్పించ గలడనీ నాకు బానే తెలుసు. ఆయనకు జీవితంలో సాహిత్యం ఓ భాగం. సమాజం సాహిత్యంలో ఓ భాగం. నాకు సాహిత్యమే జీవితం. సాహిత్యం సమాజంలో ఓ భాగం. నాకులా భావించాలని ఆయనా, ఆయనలా జీవితాన్ని అనుభవించాలని నేనూ అనుకున్న ...ప్రయత్నించిన...ప్రభావితమైన క్షణాలు నేనెరిగినంతవరకూ ఉన్నాయి. భారతీయ విజ్ఞానానికి యూరోపీయుల చేతికిందనున్న సైన్సు పాలకవర్గం ఇవ్వవలసిన స్థానం ఇవ్వలేదన్న ఆయన హృదయ ఘోష నాకు వినిపిస్తూనే ఉంటుంది. అందువల్ల నేను తనను సంఘ పరివారంకి అంటగట్టెయ్యొచ్చని నామీద ఆయనకు అనుమానం అని నా అనుమానం. ఆయనకి సమూహ దురభిమానాలులేవని నాకు బాగా తెలిసినా, తన సమూహాన్ని తక్కువజేసి ఎవరైనా ఏమన్నా అంటే వాళ్లతో నిస్సందేహంగా పోట్లాటకి దిగుతాడు. దానాదీనా ఆయనది క్రియా ప్రతిక్రియా అన్నదీ, ఆయనిది జాగ్రత్తా అజాగ్రత్తా అన్నదీ నేనింకా ఆలోచిస్తున్న విషయం.

*నాకు మాత్రమే తెలిసిన కవన శర్మ –*

పైకి చెప్పలేని, రసపట్టులో తర్కము కూడని అనేకానేక సందర్భాలలో ఆయన హృదయ ఔన్నత్యం ముందు శిరస్సు వంచి నమస్కారం చెయ్యటం తప్ప అన్యధా శరణం నాస్తి. ప్రజా స్వామిక లక్షణాలలో ఆయనది అగ్రస్థానం. వ్యక్తిగత కళాకౌశలాలలో ఆయన రాచకొండకు తీసిపోడు. అయినా నా అంచనా ప్రకారం రాచకొండ అంతగా కవన శర్మ పుష్పించకపోటానికి కారణం ఆయన వ్యక్తిగత మనస్తత్వమా – ఆయన జీవించిన కాలమా – ఆయనకు లభించిన జీవితమా – అన్న నా మధనకు సమాధానం లేదు. లభించదు.

*మా ఇద్దరికీ కలిసి తెలిసిందొక్కటే –*

మా ఇద్దరికీ ఒకరికి ఒకరు కావాలి. అందుకోసం ఒకరిని ఒకరు భరిస్తాం.

*నామటుక్కు నాకు –*

నా జీవితంలో నేను పోగొట్టుకున్న వాటన్నింటిలో, ప్రధానమైన వాటిలో, వల్లంపాటి ఒకటైతే ఇంకా మిగిలిన వాటిలో, ప్రధానమైన వాటిలో, కవన శర్మ ఒకరు.

అనిర్దిష్టతని నిర్దిష్టం చేసుకోవటానికీ, నిర్దుష్టం చెయ్యటానికీ పెనుగులాడే నా లో ప్రపంచానికి జవం జీవం పోసే బెంగుళూరు తోటమాలులలో కవన శర్మ ఒకరు.

*అందుకే కవన శర్మ నా తెలిసీ తెలియడు. తెలియకా తెలుసు.*

– వివిన మూర్తి

# అమ్మా నాన్నా! అమ్మో నాన్నే!

**మా** అమ్మా నాన్నా కన్నది ఇద్దరిని. పెంచినది ముగ్గురిని – నన్నూ, మా చెల్లి పద్మనీ, నేను కన్నతండ్రి గౌతమునీ. వాళ్ళని ఎదురుగా *'తాతమ్మా, తాతా'* – అని పిలిచినా వాళ్ళ వెనక *"నా పేరెంట్స్"* అంటాడు. వాడి స్కూల్ ఫ్రెండ్స్ ఎప్పుడూ ఇఆ అమ్మనే వాడి *'రియల్ మదర్'* అనుకునేవారు.

మా చెల్లి హాస్యంగా వ్రాయగలదు. దానిది మా నాన్న పోలిక. అందుకే మా అమ్మకు పద్మ అంటే ఎక్కువ ఇష్టం. నాది మా అమ్మ పోలిక. అందుకే మా నాన్నకి నేనంటే ఎక్కువ ఇష్టం.

ఈ భూప్రపంచంలో మా నాన్న ఎవరి మాటయినా వింటే, అది నాదేనట – అని ఇతర కుటుంబ సభ్యులు అంటుంటారు. మా నాన్నది *'వసుధైక కుటుంబం'* అని మా అమ్మ అంటుంది.

మా నాన్నకీ, మా గౌతంకీ కూడా జీవనాడి స్నేహితులలో వుంటుంది.

నాకూ, మా అమ్మకూ ఇల్లే దేవాలయం.

మా చెల్లి మధ్యగా వుంటుంది.

ఒకసారి నాకు ఒక కల వచ్చింది. అందులో నేనూ, గౌతమూ ప్రపంచమంతా తిరిగాము – దేవుణ్ణి వెతుక్కుంటూ. చివరిలో అక్కడ మా నాన్న ఫియెట్ కార్‌తో మా కోసం ఎదురు చూస్తున్నట్లు కనిపించారు. నాన్నే దైవమని అర్థం తియ్యబోతే, నాకు మా నాన్న పట్ల 'హీరో వార్షిప్' ఎక్కువ అని మా అమ్మ అంది.

మా నాన్నది ఉత్తరాషాఢ నక్షత్రం. సూర్యుడు అధిపతి. దూరంగా వున్న వాళ్ళు 'ఏమి తేజస్సు' అని అంటారు. దగ్గరగా వున్న వాళ్ళ మొహాలు కొంచెం మాడినట్టు వుంటాయి. ఆ తాపాన్ని దగ్గరగా భరించగల శక్తి, ఆయన శక్తికి – అంటే, మా అమ్మకి – తప్ప ఎవరికీ లేదు. ఆ ఉగ్రనరసింహస్వామికి చెంచులక్ష్మి ఎలాగో, మా వరాహనరసింహశర్మకు విజయలక్ష్మి అలాగన్నమాట!

మా నాన్నకి అహంకారం ఎక్కువ అని మా అమ్మా, ఆవిడకి మమకారమెక్కువ అని మా నాన్నా అంటారు. అహంకారం లేని మగవాళ్ళు, మమకారం లేని ఆడవాళ్ళు ఎక్కడా వుండరు. ఉన్నా ఆ కుటుంబాలు బాగుపడవు అని నా ఉద్దేశం. నా ఉద్దేశాలతోనూ, ఉపదేశాలతోనూ మా వాళ్ళకి సంబంధం లేదు.

మా మామ్మగారు పేరుకు భాస్కరమ్మ అయినా, నైజంలో సీతాసాధ్వి, తాను కన్న కొడుకుది ప్రచండమయిన బుద్ధి అని ఖచ్చితంగా నమ్మేది. 'నీకు తెలియదే' అని అనేది. తెలియకేం? వెయ్యి 'సీపీయూ'ల వేగముతో నడిచేటటువంటి ఆ మెదడు...., దగ్గర ఊరి వారి అందరికీ వినిపించేటటువంటి స్వరస్థాయి...., ట్రిగ్నోమెట్రి నేర్చుకునే అదృష్టం నాది కాక ఎవరిది? నేను మా తండ్రి పాఠాలు ఆలకిస్తే, నా అనుజులు (నా తరవాత పుట్టిన వాళ్ళు) నన్ను ఆశ్రయించేవారు.

మా తాతగారు నాగభూషణంగారు, శ్రీరామచంద్రునివలే శాంతమూర్తి. మా అమ్మకి చాలా ఇష్టం. 'ఈయనకి మావగారి పోలికయినా వచ్చుంటే బావుండేది' అని అనుకుంటుంది. మా నాన్నకి తల్లి మీద ఎంతో ప్రేమ వున్నా, తన తండ్రి అంటే అపారమయిన భక్తి. తద్దినాల మీద నమ్మకంలేని మా నాన్న, వారి తల్లితండ్రుల పెళ్ళి రోజయిన రథ సప్తమికి తన శక్తికి తగ్గట్టు అనాథులకో, వృద్ధులకో, వటువులకో భోజనము ఇత్యాదులు పెడతారు. రాముని పేరిట సంకీర్తనము జరిగినప్పుడు హనుమంతునివలె, వాళ్ళ నాన్నగారి పేరిట సంస్మరణ ఎక్కడ జరిగినా, మా నాన్నగారూ, మా పెద్దనాన్నగారూ అక్కడ హాజరవుతారు.

మా నాన్న దూరంగా వున్నప్పుడు మా అమ్మ నీరసించి కృశించేది. అమ్మ కెనడా వెళ్ళినప్పుడు మా నాన్న దిగులుగా వుయ్యాల్లో కూర్చుని బయటకు వెళ్ళేవారు కాదు (ఈ విషయం వాళ్ళిద్దరూ ఒప్పుకోరు – అది వేరే సంగతి!). వారిది ప్రేమ వివాహం. పెళ్ళికాకముందే ఉత్తరాలు వ్రాసుకునేవారు. *'ఈ అగ్నిపర్వతాన్ని ఏమి చూసి పెళ్ళి చేసుకున్నావే, అమ్మా'* అంటే, *'ఆ ఉత్తరాలు చూసే'* అంటుంది. మా నాన్న ఎక్కడికెళ్ళినా బహుచక్కని ఉత్తరాలు వ్రాస్తారు. నిజంగా, మనం అక్కడికి వెళ్ళి చూస్తే, అంత బావుండదు.

*'ఇంత మంచి సీతను ఎలా గెలుచుకున్నావు తాతా'* అని గౌతం అడిగితే, *'పోయి చదువుకోరా'* అని అంటారేగాని, నాన్న జవాబు చెప్పరు. కానీ మా కజిన్స్ ఎవరయినా, ఫలాన వారిని ప్రేమించాం అని అంటే మా నాన్నా, అమ్మా వారి తరఫున వకాల్తా పుచ్చుకుని, పెద్దవారితో వాదించి, పెళ్ళిళ్ళు జరిపిస్తారు. అందుకే కుటుంబంలో వారికి 'యువతరం నాయకులు' అని పేరు వుంది.

వారి మాతామహులు (తాతగారు) ఉపదేశించారని మా



తాత నవన శర్మ రాసిన కోతి రాతలు కి

మనవడు గౌతమ్ గీసిన రేఖాచిత్రం

నాన్న కండలు పెంచారు. వీధిలో కొట్టుకుంటున్నవారినీ, పెళ్ళాలని కొడుతున్నవారినీ నివారించ డానికీ, అమ్మ సామాను మొయ్యడానికీ, ఆ కండలు పనికొచ్చాయి.

ఆడపడుచులను రక్షించువారనీ, ఆడవారి సమస్యలపట్ల సానుభూతి కలిగివున్న వారనీ, అయనని ఫెమినిస్ట్ రచయితగా కొందరు భావించారు. కానీ చిన్న పాము పిల్లల మీదా, పెద్ద దున్నపోతుల మీదా, ఇథియోపియన్ పిల్లల మీదా, డబ్బులేని దళిత – బ్రాహ్మల మీదా, ముసలివారి మీదా, అన్యకష్టపడుతున్న మానవ – జంతువుల మీద మా నాన్నకి జాలి కలదు. “అన్యభూతదయ ఎక్కువే! ‘పెళ్ళాం’ మీద మాత్రము జాలి లేదు” అని మా అమ్మ గొణుక్కుంటుంది. ఈ అన్నపూర్ణా దేవికి తన చేతుల మీదుగా సహాయం చెయ్యడం ఇష్టం. అందుకని ఒకరికి తెలియ కుండా ఒకరు అవసరమయిన వారికి సహాయం చేస్తూ వుంటారు. సర్వసాక్షికి, నాకు, అన్నీ కనిపిస్తూనే వుంటాయని మరిచిపోతారు.

❀ ❀ ❀

I don't think it is apt to label my father or mother as feminists or environmentalists or any other 'ists or 'ians.

My father is just a compassionate person, who keenly feels the pain or hunger of any other living being. My mother loves to feed things - plants, animals, people and especially grandchildren.

He likes to preserve all beautiful and good things, be it our environment, our philosophy, our history or our heritage buildings. My mother likes to preserve all things from my grandfather's mirror to my son's drawings.

My father is very fond of order whether in traffic, in society or on his dining table. My mother loves music and harmony.

They both love to think, to create, to do, to learn, and to teach. They love to play and to have fun and adventure. My parents like to watch old Telugu movies and shop for vegetables together.

And they also love to argue about the exact activities of the day and the exact manner and sequence of doing then. Living with them is like living on the edge of a super-active cyclone. Having them visit you is like being hit by a volcano. But without them, life is extremely boring, and we would not have it any other way!

***- Satya Sarada***

# Maa Naanna Gurinchi Naalugu Maatalu

Nannagaru is not a typical Indian father - he played with us, gave us a lot of freedom and did not expect blind obedience. As a result of this unique style of upbringing I think we turned out to be not typical Indian children. Our friends' fathers were sometimes taken aback at our general chumminess and assumption (or some might say presumption) of equality. As we grew older we learned to not to air our opinions always - but we formed our own opinions, nonetheless.

Nannagaru is very adventurous and loves to travel. I have a vague suspicion that he must have had a mandate from the Indian government for spreading the message of Indian (substitute South Indian –Telugu based on context) greatness in the four corners of the world. Nannagaru made it a point to wear panchalalchi to work once in a while, even in Australia and West Indies. In our family, daring to be different was always ok and the path less travelled was always preferred. Nannagaru always took great pride in his nation and his culture. When we were in Australia, and I was slowly forgetting Telugu, he refused to speak to me unless I spoke in Telugu. Of course this did not mean that he was traditional or old fashioned. He knew about traditions and ensured that we knew about our traditions. After that, we were always free to choose whatever we liked. Except in the matter of clothes, where we were free to choose whatever he liked – flat heeled sensible shoes, and modest (baggy oversized clothes).

If I had to choose between asking my sister for help with my school work or my father, I would pick my sister any day. Unfortunately for her, she did not have that choice since she was the older one. I.I.Sc. professors pride themselves on their ability to derive everything from first principles. Anyone who is desperately trying to cram for an exam knows that this is to be avoided at all costs. He also has some very memorable teaching techniques. My poor ear still remembers all about tension and compression!

There were a lot of books at home and reading was encouraged. Although most of my reading was in English, Nannagaru read out to us many Telugu books including his own while he was in the process of writing them or right after he finished. I liked ones in which I could identify with the characters (Maa Kutumbam) and ones that were funny. Frequently they were the same! I remember being read all the wonderful Mullapudi stories, Kanyasulakam , and Sri Sri's poem – Pathithulara. Watching movies was also encouraged especially if the movie had S.V. Ranga Rao and Savithri in it and was titled Mayabazaar. Pathaala Bhairavi and Missamma were other favourites. I think we saw these movies at least once a year. Nannagaru loves "padyalu" and Madhava Pedi Satyam's rendering of "Bussy.." . Never one to be on the sidelines, he invariably joined in with any record playing or other person (Amma) singing. Unfortunately, Nannagaru did not inherit his either of his parents' (or anyone else's ) musical ability.

Nannagaru is quite the athlete. He taught us cycling and swimming at a young age and table tennis and tennis when we were older. He felt that exercise was very important and would take us all on long hikes in the days when there were about 10 cars in all of Bangalore. We had long walks and long chats during those long walks and lots of picnics growing up.

There is never a dull moment in the Kandula household. We get up early in the morning and are almost half way through the day before the rest of the world wakes up (Twaragaa, twara twaragaa). Naturally we go to bed while the rest of the world is still up. Time is of essence and being punctual is VERY important. People that have visited us over the years know that it is prudent to arrive on time when invited for dinner.

Nannagaru is broadminded and modern. He would not restrict me to any language, caste or nationality in terms of who I could marry. He had one small request though - having done his M.Tech in Kharagpur and eaten potatoes for two years straight in his hostel– "No Bengalis, please", he said, "I hate potatoes especially when cooked with tomatoes". Naturally, I married a Bengali – Subhasis Ghoshal, a professor of Civil Engineering just like Nannagaru, who like him, loves anything Amma cooks, loves sports and the great outdoors and to my dismay, is as good a singer as Nannagaru. Nannagaru is your regular doting grandfather -taking Ila to the beach practically every day in Vizag while we were there. I rather suspect, that Nannagaru would even eat potatoes and tomatoes if Ila made them!

I suppose most people think that their parents are the best in the world – but in my case, I'm right! I loved my childhood and although I try to recreate the same atmosphere for Ila, I just don't seem to make life as interesting as they made it for me.

***- Padma Kandula Ghoshal***

Owned, Edited, Printed and Published by Y.V.S.R.S. Sai :: Phones : 2707 1500 (0) 2707 7599 (R)
Corporate Office Address : 1-9-286/2/P, Vidyanagar, Hyderabad - 500 044.
Printed at Charita Impressions, 1-9-1126/B, Azamabad, Hyderabad - 500 020.